# రాబడి

## బుల్లిష్ మూమెంటం

మార్కెట్ పల్స్

యూఎస్, యూరప్ మార్కెట్లలో నెలకొన్న బలమైన అప్‌ట్రెండ్‌ను అనుసరిస్తూ విదేశీ ఇన్వెస్టర్లు షార్ట్ కవరింగ్ జరపడంతో ఎన్ఎస్ఈ నిఫ్టీ రికార్డు గరిష్ఠస్థాయికి చేరింది. వారం మొత్తంమీద 473 పాయింట్ల భారీ లాభంతో 20,268 పాయింట్ల వద్ద ముగిసింది. వచ్చే ఏడాది అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించవచ్చన్న అంచనాలు నెలకొనడంతో యూఎస్ బాండ్ ఈల్డ్స్, డాలర్ ఇండెక్స్ హఠాత్తుగా పతనమయ్యాయి. దీంతో ఈక్విటీలు, బంగారం గత వారం పెద్ద ర్యాలీ జరిపాయి. అంతర్జాతీయ సంకేతాలతో పాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఈ వారం ట్రెండ్‌ను నిర్దేశిస్తాయని విశ్లేషకులు చెపుతున్నారు. అయితే నిఫ్టీ-50లో కీలక భాగమైన బ్యాంక్ నిఫ్టీ ఇండెక్స్ ఆల్‌టైమ్ హైకి మరో 1,500 పాయింట్ల దూరంలో ఉన్నది. రానున్న రోజుల్లో బ్యాంక్ నిఫ్టీ ముందంజవేయకపోతే, ప్రస్తుత నిఫ్టీ ర్యాలీకి బ్రేక్ పడవచ్చని అనలిస్టులు హెచ్చరిస్తున్నారు. నిఫ్టీ మంత్లీ చార్టుల్లో బుల్లిష్ క్యాండిల్ ఏర్పడిందని, డెయిలీ చార్టుల్లో బుల్లిష్ మూమెంటం కన్పిస్తున్నదని సామ్కో సెక్యూరిటీస్ సీఈవో జిమిత్ మోది వివరించారు.

**కీలక మద్దతు 20,100**

ఈ వారం నిఫ్టీకి 20,100 పాయింట్ల మద్దతు కీలకమైనదని, ఈ స్థాయిపైన నిలదొక్కుకుంటే 20,450-20,500 వరకూ ర్యాలీ కొనసాగుతుందని యాక్సిస్ సెక్యూరిటీస్ రీసెర్చ్ అనలిస్ట్ రాజేశ్ పాల్వియా అంచనా వేశారు. ఈ వారం నిఫ్టీ 20,350 స్థాయిని అధిగమిస్తే 20,550-20,620 వరకూ పెరగవచ్చని జిమిత్ మోది విశ్లేషించారు. 20,000 స్థాయి వద్ద గట్టి మద్దతు లభిస్తున్నదని తెలిపారు. నిఫ్టీ తక్షణ లక్ష్యం 20,400-20,500 శ్రేణికాగా, ఈ శ్రేణిపైన బ్రేడయితే 20,700-20,800 వరకూ ర్యాలీ జరపవచ్చని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ కునాల్ షా అంచనా వేశారు.

# అప్రమత్తంగా లేకపోతే అంతే..



*విమానయానం అందరికీ అందుబాటులోకి వచ్చిన దగ్గర్నుంచి విమాన టిక్కెట్ కుంభకోణాలు పెరుగుతున్నాయి.*

**సోషల్ మీడియా, నకిలీ వెబ్‌సైట్లను ఆసరాగా చేసుకుని.. మోసగాళ్లు నమ్మశక్యం కాని రీతిలో తక్కువ ధరలకే ఎయిర్‌లైన్ టిక్కెట్లను అమ్మకానికి పెడుతున్నారు.**

*దీన్నిచూసి అమాయకులు ఇట్టే ఆకర్షితులై నిండా మునుగుతున్నారు. దీంతో ఈ రకమైన మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, లేకపోతే నష్టం తప్పదని అటు పోలీసులు, ఇటు విమానయాన సంస్థలు ప్రయాణీకుల్ని హెచ్చరిస్తున్నాయి.*

### విమాన టిక్కెట్ల కొనుగోలులో పెరుగుతున్న మోసాలు

రాజేశ్ హైదరాబాద్ నుంచి ముంబై వెళ్లాలనుకుంటున్నాడు. విమాన టిక్కెట్ల కోసం ఆన్‌లైన్‌లో వెతుకుతుండగా, తక్కువ ధరకే కనిపించాయి. ఎయిర్‌లైన్ అధికారిక వెబ్ సైట్, పైగా పేరొందిన ట్రావెల్ ఏజెన్సీయేకదా అని ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే బ్యాంక్ ద్వారా నగదు బదిలీ చేసి టిక్కెట్ బుక్ చేసుకున్నాడు. తీరా బయలుదేరి విమానాశ్రయానికి వెళ్తే అక్కడ మోసపోయానని గుర్తించాడు. సెలవులు రావడంతో మహేశ్ కూడా కుటుంబంతో కలిసి టూర్ ప్లాన్ చేశాడు. అందరికీ టిక్కెట్లు బుక్ చేసుకుని లగేజీలతో వెళ్తే అసలు సంగతి తెలిసి లబోదిబోమన్నాడు. ఇది కేవలం రాజేశ్, మహేశ్‌లకేకాదు.. ఈమధ్య కాలంలో ఎందరికో ఎదురవుతున్న చేదు ఘటనలు. ప్రస్తుతం ఎయిర్‌లైన్ టిక్కెట్ డీల్స్ సర్వసాధారణమైపోయాయి. ఇందుకు తగ్గట్టే ఇటీవలికాలంలో విమాన టిక్కెట్ మోసాలూ తరచూ వినిపిస్తున్నాయి. నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా వేదికగా అక్రమాలకు తెగబడుతున్నారు. తక్కువ ధరకే ఆయా పర్యాటక ప్రాంతాలకు లేదా నగరాలకు ప్రయాణించవచ్చని నమ్మిస్తూ అమాయకులకు స్కామర్లు టోకరా వేస్తున్నారు. ఆఫర్ల మాయలోపడి వారు చెప్పినట్టే తక్షణ చెల్లింపులు చేసి చివరకు చేతులు కాల్చుకుంటున్నారు.

**ఇదీ.. సంగతి**

చూడ్డానికి విమానయాన సంస్థల అధికారిక వెబ్‌సైట్లలాగే కనిపించే నకిలీ వెబ్‌సైట్లు, అచ్చం అలాగే ఉండే ప్రముఖ ట్రావెల్ ఏజెన్సీల నెట్‌వర్క్‌లను, ఏజెంట్లను ఆసరాగా చేసుకుని స్కామర్లు ఈ మోసాలకు పాల్పడుతున్నారు. తక్కువ ధరలకు టిక్కెట్లను పెట్టి వాటి కోసం వచ్చిన కస్టమర్లకు వెంటనే పేమెంట్ చేయాల్సిందిగా సూచిస్తున్నారు. ఆఫర్ ఎక్కడో మిస్సవుతుందోనన్న కంగారులో బ్యాంక్ బదిలీ, వర్చువల్ కరెన్సీలు లేదా నగదుతో ప్రయాణీకులు కొనేస్తున్నారు. సందర్భంగా టిక్కెట్లపై డిస్కౌంట్లను ఆఫర్ చేస్తుంటాయన్న విషయం తెలిసిందే. సరిగ్గా మోసగాళ్లకు ఇదే లాభిస్తున్నది. వీటిని అడ్డం పెట్టుకునే అమాయక ప్రయాణీకులను మోసం చేస్తున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెప్తున్నాయి.

**ఇలా గమనించండి..**

టిక్కెట్ ధర బాగా తక్కువగా ఉంటే అనుమానించాలి. అలాగే విమాన సర్వీసు ఒకటి, రెండ్రోజుల్లో బయలుదేరుతున్నదంటూ ఆఫర్లు పెట్టినా అప్రమత్తం కావాల్సిందే. సదరు వెబ్‌సైట్‌లో సమాచారం అరకొరగా ఉన్నా అక్కడి నుంచి వెనక్కి తగ్గడం ఉత్తమం అని సైబర్ క్రైమ్ నిపుణులు సూచిస్తున్నారు.

**ఇలా చేయండి..**

విమాన టిక్కెట్లను నేరుగా ఎయిర్‌లైన్ సంస్థ నుంచిగానీ, ప్రధాన ట్రావెల్ ఏజెన్సీలకు వెళ్లిగానీ కొనడం మంచిది. ఇక ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలనుకుంటే దాని విశ్వసనీయతను ముందుగా చెక్ చేయాలి. అంతేగాక సురక్షితమైన పేమెంట్ వ్యవస్థ ఉంటేగానీ ముందుకెళ్లవద్దు. అలాగే టిక్కెట్ క్యాన్సిల్ చేసుకుంటే రిఫండ్ పాలసీ తదితరాలన్నింటినీ క్షుణ్ణంగా చదవాలి. ఎవరికీ మీ వివరాలను, ముఖ్యంగా క్రెడిట్, డెబిట్ కార్డు నెంబర్లను, ఓటీపీలను చెప్పరాదు.

# కారు కొంటారా..

## ముఖ్యంగా చూడాల్సిన మూడు పాయింట్లు ఏమిటి?

*ఇయర్ ఎండ్ ఆఫర్లు టెంప్టింగ్‌గా ఉంటాయి.*

**పాత కారును అమ్మేసి కొత్తది కొనేందుకు కూడా చాలా ఎక్స్చేంజ్ ఆఫర్లు, డిస్కౌంట్లు కనిపిస్తుంటాయి మరి.**

*దీంతో కొనుగోలుదారులు సైతం ఈ పండుగ సీజన్‌కు వాహన లక్ష్మిని ఇంటికి తెచ్చుకోవాలని చూస్తూంటారు. అయితే ఈ మూడు అంశాలను పరిగణనలోకి తీసుకుని ఓ నిర్ణయానికి రావడం ఉత్తమం.*

**వడ్డీరేట్లపై కన్నేయండి**

ఏదైనా వెహికల్ కొనేముందు పదిచోట్ల దాని ధర, ఇతరత్రా ఫీచర్లు, విశేషాలు, ఆఫర్లు తెలుసుకోవడం మంచిది. మీ బ్యాంక్ మీకిచ్చిన ప్రీ ఆఫర్ కాకుండా, ఇతర బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల్లో వాహన రుణాలు ఏ వడ్డీరేట్లకు ఇస్తున్నారో తప్పక కనుక్కోండి. క్రెడిట్ స్కోర్ బాగుంటే అతి తక్కువ ఇంట్రెస్ట్‌కు రుణాలు లభిస్తున్న కాలమిది. కాస్త ఓపిగ్గా వెతికితే 1-2 శాతం తక్కువకు ఎలాంటి సందేహం లేదు. సాధారణంగా తక్కువ వడ్డీకి లోన్ ఇచ్చేవాళ్ల దగ్గర నిబంధనలు కఠినతరంగా ఉంటాయి. అదే ఇంకొన్ని సంస్థలు ఉదారంగా రుణాలు ఇచ్చినప్పటికీ బయటి మార్కెట్‌తో పోల్చితే 2-5 శాతం వరకూ ఇంట్రెస్ట్ రేట్ ఎక్కువగా ఉంటుంది. అయితే మీ దగ్గర పక్కా డాక్యుమెంటేషన్, మీకు ఆకర్షణీయమైన వేతనం, మీరు పెద్ద కంపెనీలో పని చేస్తూంటే మాత్రం మొహమాటం లేకుండా బేరాలాడండి. ఇదే మీ వడ్డీ భారాన్ని బాగా తగ్గిస్తుంది.

**లోన్ దొరుకుతుందనడంలో డౌన్ పేమెంట్ ఎంత?**

అత్యధికులు ఆటో లోన్లపైనే ఆధారపడి కొంటూంటారు. కాబట్టి డౌన్ పేమెంట్ గురించి ఆలోచించాలి. వాహన విలువలో బ్యాంకులు 90 శాతం వరకూ లోన్ ఇస్తున్నాయ్ కదా అని తీసుకుంటే ఆ భారాన్ని మనమే మోయాలి. అందుకే 5, 10 శాతం డౌన్ పేమెంట్ కోసం చూసుకోకుండా కనీసం 20 శాతానికి తక్కువ లేకుండా డౌన్ పేమెంట్ కెపాసిటీ ఉన్నప్పుడే కారు తీసుకోవడం ఉత్తమం. ఇక్కడే మీరు 20/04/10 రూల్ పాటించాలి. ఈ రూల్ ప్రకారం కనీసం 20 శాతం డౌన్ పేమెంట్, గరిష్ఠంగా 4 ఏండ్లలో లోన్ క్లియరెన్స్, మీ నెలవారీ వేతనాల్లో ఈఎంఐ 10 శాతానికి మించకుండా చూసుకోవడం వంటివి ప్రధానం. ఇదో బేసిక్ పర్సనల్ ఫైనాన్స్ థంబ్ రూల్.

**రుణ కాలపరిమితి**

కారు ఎప్పటికైనా డిప్రిషియేటింగ్ అసెట్. దీని విలువ రోజులు గడిచేకొద్దీ తగ్గేదే కానీ పెరిగేది కాదు. వాళ్లు ఇస్తున్నారు కదా అని తీసుకోవడం కాకుండా, సాధ్యమైనంత త్వరగా లోన్ క్లియర్ చేసుకోండి. మొదటగా డౌన్ పేమెంట్ ఎక్కువ చేయండి. తర్వాత రుణ కాలపరిమితి కూడా ఆరేడేండ్లు కాకుండా గరిష్ఠంగా నాలుగైదేండ్లకే పరిమితం చేసుకోండి. ఉదాహరణకు మీరు రూ.10 లక్షలకు కారు తీసుకుని, లక్ష డౌన్ పేమెంట్ చేశారనుకుందాం. ఇప్పుడు రూ.9 లక్షల లోన్‌ను ఐదేండ్ల కాలపరిమితికి తీసుకుంటే నెలనెలా ఈఎంఐ రూ.18,249. చివరకు రూ.1,94,925 వడ్డీ రూపంలో అధికంగా కట్టాలి. అదే డౌన్ పేమెంట్ రూ.2 లక్షలు చేస్తే ఈఎంఐ రూ.16,221కి తగ్గుతుంది. వడ్డీ భారం రూ.1,73,267. ఇక్కడే మీకు రూ.21వేలు ఆదా కనిపిస్తోంది.

**చివరగా..**

కారును ఓ హోదాగా కాకుండా దాని అవసరం మీకెంత? అని ఆలోచించి ముందుకెళ్లడం మంచిది. అలాగే పెట్రో ఆధారిత వాహనాల కంటే విద్యుత్తు ఆధారిత వాహనాలు కొనడం వల్ల చేకూరే ప్రయోజనాన్నీ లెక్కించి ఓ నిర్ణయానికి రండి. కొత్త కార్లనేగాక, సెకండ్ హ్యాండ్ కార్లనూ ఓ లుక్కేయండి. కారు బాగుండి, ధర తక్కువగా ఉంటే కొనడానికి ట్రై చేయండి. మీకు స్థోమత ఉంటే, నెలవారీ బడ్జెట్ అనుకూలిస్తే.. కారు అప్పును వీలైనంత త్వరగా తీర్చేయండి.

*-నాగేంద్రసాయి కుందవరం*

### ఎఫ్‌డీలపై బ్యాంకుల్లో వడ్డీ

బ్యాంకుల్లో డిపాజిట్ చేయాలనుకుంటున్నారా..అయితే ఏయే బ్యాంకుల్లో ఎంత వడ్డీని ఇస్తున్నాయో మీకు తెలుసా. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు ఇటీవలకాలంలో డిపాజిట్‌దారులను ఆకట్టుకోవడానికి అత్యధిక వడ్డీని ఆఫర్ చేస్తున్నాయి. బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ 3-7.10 శాతం వరకు వడ్డీని ఆఫర్ చేస్తుండగా, మిగతా బ్యాంకులు, ఆర్థిక సేవల సంస్థలు కూడా ఇదే స్థాయిలో ఇస్తున్నాయి. రిటైల్ టర్మ్ డిపాజిట్ల కంటే సీనియర్ సిటిజన్లకు మాత్రం అర శాతం వరకు అధిక వడ్డీని ఆఫర్ చేస్తున్నాయి.

| బ్యాంక్ | వడ్డీరేటు(శాతంలో) |
|---|---|
| ఎస్బీఐ | 3-7.10 |
| హెచ్‌డీఎఫ్‌సీ | 3-7.25 |
| ఐసీఐసీఐ | 3-7.10 |
| ఐడీబీఐ | 3-6.75 |
| కొటక్ మహీంద్రా | 2.75-7.20 |
| బీవోబీ | 3-7.05 |
| కెనరా | 4-7.25 |

# అప్పట్లో తల్లి, తండ్రి.. ఇప్పుడు తనయుడు

**ఒకే కుటుంబం నుంచి ముగ్గురు అసెంబ్లీకి**

హైదరాబాద్, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ) : అప్పట్లో తల్లి, తండ్రి.. ఇప్పుడు తనయుడు.. ఇలా ఒకే కుటుంబం నుంచి ముగ్గురు అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించిన రికార్డును సిర్పూర్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన పాల్వాయి కుటుంబం దక్కించుకుంది. సంఖ్యాపరంగా ఒకటో నెంబర్ నియోజకవర్గమైన ఇక్కడి నుంచి గతంలో పాల్వాయి పురుషోత్తంరావు 1989, 1994లో ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999 ఎన్నికల్లో పోటీచేసిన ఆయన్ను పీపుల్స్‌వార్ కాల్చి చంపగా, ఆయన భార్య పాల్వాయి రాజ్యలక్ష్మి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి, గెలుపొందారు. సుదీర్ఘకాలం తర్వాత తనయుడు పాల్వాయి హరీశ్ బీజేపీ అభ్యర్థిగా సిర్పూర్ నుంచి గెలుపొందారు.

**ఒకే కుటుంబం నుంచి గెలిచినవారు**

- తండ్రి, తనయులైన కేసీఆర్, కేటీఆర్‌లిద్దరూ గజ్వేల్, సిరిసిల్ల నుంచి ఘనవిజయం సాధించి ఒకే అసెంబ్లీకి మరోసారి ప్రాతినిధ్యం వహించనున్నారు. కేసీఆర్ మేనల్లుడైన హరీశ్‌రావు సిద్దిపేట నుంచి రికార్డు విజయాన్ని నమోదుచేశారు.
- భార్యభర్తలైన ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి పద్మావతి హుజూర్‌నగర్, కోదాడ నుంచి పోటీచేసి విజయం సాధించారు.
- మైనంపల్లి హన్మంతరావు మల్కాజిగిరి, ఆయన తనయుడు రోహిత్‌రావు మెదక్ నుంచి పోటీచేయగా.. రోహిత్ విజయం సాధించగా, హన్మంతరావు పరాజయం పాలయ్యారు.
- మాజీ కేంద్రమంత్రి జీ వెంకటస్వామి తనయులిద్దరూ కాంగ్రెస్ నుంచి గెలిచారు. బెల్లంపల్లి నుంచి జీ వినోద్, చెన్నూరు నుంచి జీ వివేక్ ఇద్దరూ గెలుపొందారు. వెంకటస్వామి అసెంబ్లీకి ఎన్నికై రాష్ట్ర మంత్రిగా సేవలందించగా, వినోద్ ఒక పర్యాయం రాష్ట్రమంత్రిగా సేవలందించారు. వికారాబాద్ నుంచి గెలిచిన మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్.. వినోద్, వివేక్‌కు సమీప బంధువు కాగా, ముగ్గురు ఒకేసారి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించనున్నారు.
- కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండ, ఆయన సోదరుడు రాజగోపాల్‌రెడ్డికి మునుగోడు నుంచి విజయంసాధించారు. వీరిద్దరు భువనగిరి ఎంపీలుగా గెలవగా, తాజాగా ఇద్దరు అసెంబ్లీకి గెలిచారు.
- కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి కుమారుడు జయవీర్‌రెడ్డి నాగార్జునసాగర్‌లో గెలుపొందారు. మాజీ మంత్రి చిట్టెం నర్సిరెడ్డి సమీప బంధువు చిట్టెం పర్ణికారెడ్డి నారాయణపేటలో గెలిచారు.
- నాగర్‌కర్నూల్‌లో ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి తనయుడు డాక్టర్ కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి గెలుపొందారు.
- మాజీ స్పీకర్ శ్రీపాదరావు తనయుడు శ్రీధర్‌బాబు మంథనిలో, నారాయణఖేడ్‌లో కిష్టారెడ్డి తనయుడు సంజీవరెడ్డి, అందోల్‌లో మాజీ మంత్రి రాజనర్సింహ తనయుడు దామోదర రాజనర్సింహ గెలుపొందారు.
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఓటమి పాలు కాగా, ఆయన అల్లుడు మదన్‌మోహన్‌రావు ఎల్లారెడ్డి నుంచి గెలుపొందారు. దయాకర్‌రావు సోదరుడు ప్రదీప్‌రావు వరంగల్-తూర్పు నుంచి ఓటమి చవిచూశారు.
- మామా అల్లుళ్లు అయిన చామకూర మల్లారెడ్డి మేడ్చల్ నుంచి, మర్రి రాజశేఖర్‌రెడ్డి మల్కాజిగిరి నుంచి ఘన విజయాన్ని నమోదుచేశారు. ఇద్దరు ఒకే సమయంలో అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించనున్నారు.
- కంటోన్మెంట్‌కు సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా పనిచేసిన సాయన్న కూతురు లాస్యనందిత కంటోన్మెంట్‌లో విజయం సాధించారు.
- ఆసిఫాబాద్ నుంచి పోటీచేసిన కోవా లక్ష్మి.. మాజీ మంత్రి కోట్నాక భీంరావు కూతురు కాగా, ఆమె విజయం సాధించారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తనయుడిగా విజయతీరాలకు చేరారు.

# తడబడ్డా.. నిలబడ్డ మజ్లిస్

- **ఓల్డ్ సిటీ ఏడు స్థానాలు గెలుచుకున్న ఎంఐఎం**
- **రెండుచోట్ల గట్టి పోటీనిచ్చిన కాంగ్రెస్, ఎంబీటీ**

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కొంత తడబడినా పాతనగరంలోని ఏడు స్థానాలను మజ్లిస్ పార్టీ తిరిగి నిలబెట్టుకున్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం ఏడు స్థానాల్లో గెలుపొందింది. ఈ సారి తొమ్మిది స్థానాల నుంచి పోటీచేసిన ఆ పార్టీ.. ఏడు స్థానాల్లోనే విజయం సాధించింది. చార్మినార్, యాకుత్‌పుర, చాంద్రాయణగుట్ట, బహదూర్‌పుర, మలక్‌పేట, కార్వాన్, నాంపల్లిలో గెలుపొందగా.. రాజేంద్రనగర్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానాల్లో ఓటమి పాలైంది. ఈ సారి ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థులు తమ సమీప ప్రత్యర్థులతో తీవ్ర పోటీని ఎదుర్కొన్నారు. ముఖ్యంగా యాకుత్‌పుర నియోజకవర్గంలో ఎంఐఎం అభ్యర్థి కేవలం 810 ఓట్ల తేడాతో గెలుపొందారు. నాంపల్లిలో సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి ఫిరోజ్‌ఖాన్ నుంచి గట్టి పోటీని ఎదుర్కొని చివరకు 2,175 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. చాంద్రాయణగుట్ట ఎంఐఎం అభ్యర్థి అక్బరుద్దీన్ ఒవైసీ 81,660 ఓట్లతో తేడాతో సమీప బీఆర్ఎస్ అభ్యర్థిపై గెలుపొందారు.

# అసెంబ్లీకి 51 కొత్త ముఖాలు

## అందులో ముగ్గురు మహిళలు.. అత్యధికంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఎన్నిక

హైదరాబాద్, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ): తెలంగాణ అసెంబ్లీలో ఈసారి 51 మంది తొలిసారిగా అడుగుపెట్టనున్నారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఏకంగా 8 మంది కొత్తవారు శాసనసభకు ఎన్నికయ్యారు. ఉమ్మడి మెదక్ నుంచి కేవలం ఇద్దరు మాత్రమే మొదటిసారి శాసనసభలో అడుగుపెట్టనున్నారు. కొత్తగా శాసనసభకు ఎన్నికైన వారిలో దాదాపు 18 మంది ఎలాంటి రాజకీయ అనుభవం లేనివారే కావడం గమనార్హం. వీరంతా క్రియాశీలక రాజకీయాలతో సంబంధం లేకుండా తొలిసారిగా పోటీ చేసి గెలుపొందినవారే కావడం విశేషం. జిల్లాలవారీగా శాసనసభకు మొదటిసారి ఎంపికైన సభ్యులు వారి నియోజకవర్గాల వివరాలు ఇలా ఉన్నాయి.

**ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో..**

1) అలంపూర్ – విజయుడు 2) నారాయణపేట – పర్ణికారెడ్డి 3) మక్తల్ – వాకిటి శ్రీహరి 4) దేవరకద్ర – మధుసూదన్‌రెడ్డి 5) వనపర్తి – తూడి మేఘారెడ్డి 6) జడ్చర్ల – అనిరుధ్‌రెడ్డి 7) కల్వకుర్తి – కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో..**

1) పాలేరు – పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి 2) వైరా – రాందాస్‌నాయక్ 3) అశ్వారావుపేట – ఆదినారాయణ 4) సత్తుపల్లి – మట్టా రాగమయి 5) భద్రాచలం – తెల్లం వెంకట్రావు

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో..**

1) వరంగల్ పశ్చిమ – నాయిని రాజేందర్‌రెడ్డి 2) వర్ధన్నపేట – కేఆర్ నాగరాజు 3) పాలకుర్తి – యశస్విని రెడ్డి 4) మహబూబాబాద్ – మురళీనాయక్ 5) డోర్నకల్ – రాంచంద్రునాయక్ 6) భూపాలపల్లి – గండ్ర సత్యనారాయణరావు 7) జనగామ – పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా..**

1) హుజూరాబాద్ – పాడి కౌశిక్‌రెడ్డి 2) వేములవాడ – ఆది శ్రీనివాస్ 3) కోరుట్ల – డాక్టర్ సంజయ్ 4) మానకొండూరు – కవ్వంపల్లి సత్యనారాయణ 5) రామగుండం – రాజ్‌ఠాకూర్ 6) ధర్మపురి – అడ్లూరి లక్ష్మణ్ 7) చొప్పదండి – మేడిపల్లి సత్యం 8) హుస్నాబాద్ –పొన్నం ప్రభాకర్

**ఉమ్మడి మెదక్ జిల్లాలో..**

1) దుబ్బాక – కొత్తప్రభాకర్‌రెడ్డి 2) మెదక్ – మైనంపల్లి రోహిత్

**ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో..**

1) సికింద్రాబాద్ కంటోన్మెంట్ – లాస్య నందిత 2) మల్కాజిగిరి – మర్రి రాజశేఖర్‌రెడ్డి 3) తాండూరు – మనోహర్‌రెడ్డి 4) ఉప్పల్ –లక్ష్మారెడ్డి

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో..**

1) ఆదిలాబాద్ – పాయల్ శంకర్ 2) బోథ్ – అనిల్ జాదవ్ 3) మంచిర్యాల – ప్రేమ్‌సాగర్‌రావు 4) సిర్పూర్ – పాల్వాయి హరీశ్ 5) చెన్నూర్ – వివేక్ 6) ఖానాపూర్ – ఎడమ బొజ్జు 7) ముథోల్ – రామారావుపటేల్

**ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో..**

1) ఆలేరు – బీర్ల ఐలయ్య 2)నాగార్జునసాగర్ – జయవీర్‌రెడ్డి 3) మిర్యాలగూడ – బత్తుల లక్ష్మారెడ్డి 4) భువనగిరి – కుంభం అనిల్‌రెడ్డి 5) తుంగతుర్తి – మందుల సామ్యేల్

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో..**

1) కామారెడ్డి – వెంకటరమణారెడ్డి 2) ఆర్మూర్ – రాకేశ్‌రెడ్డి 3) నిజామాబాద్‌రూరల్ – డాక్టర్ భూపతి రెడ్డి, 4) నిజామాబాద్ – అర్బన్ సూర్యనారాయణగుప్తా 5) జుక్కల్ – లక్ష్మీకాంతారావు 6) ఎల్లారెడ్డి – మదన్‌మోహన్‌రావు


**గౌరవనీయమైన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి వారి సమక్షంలో**

**ఇంటి నం.11-4-660, 5వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్ హిల్స్, లక్డీ-కా-పూల్, హైదరాబాద్-500 004**

**దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్ఎస్పిడిసిఎల్)**

**బహిరంగ ప్రకటన**

1. ఇందుమూలంగా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్ఎస్పిడిసిఎల్) పరిధిలోని యావన్మందికి తెలియజేయునది ఏమనగా ప్రభుత్వ యాజమాన్యంలోని డిస్ట్రిబ్యూషన్ మరియు రిటైల్ సప్లయి లైసెన్స్ నెం.13/2000 తేది:29-12-2000 కలిగి ఉన్న దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్ఎస్పిడిసిఎల్), తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (TSERC) ముందు FY 2023-24 సంవత్సరానికి గాను ARR & FPT, CSS మరియు **గ్రిడ్ సపోర్ట్ ఛార్జీలతో** సహా FY 2023-24 ఆమోదం కోసం పిటిషన్ దాఖలు చేశారు. కమిషన్ అప్పటికే 2023-24 ఆర్థిక సంవత్సరానికి ARR మరియు CSSతో పాటు రిటైల్ సరఫరా టారిఫ్‌ను నిర్ణయించింది. అందువల్ల ప్రస్తుత నోటీసు **గ్రిడ్ సపోర్ట్ ఛార్జీల** విధింపుకు పరిమితం చేయబడింది. ఈ ఫైలింగ్‌లను గౌరవనీయ కమిషన్ O.P.Nos. 81/2022లో రికార్డ్ చేసింది.
2. ఈ దాఖలాల కాపీలు గ్రిడ్ కోఆర్డినేషన్ కమిటీ నివేదికతో పాటు చీఫ్ జనరల్ మేనేజర్ (ఆర్ఏసి) పంపిణీ సంస్థ (ప్రధాన కార్యాలయం, (టిఎస్ఎస్పిడిసిఎల్) కార్పొరేట్ ఆఫీస్, ఫస్ట్ ఫ్లోర్, మింట్ కాంపౌండ్, హైదరాబాద్-500063 మరియు బంజారాహిల్స్, హైదరాబాద్ (సౌత్ ), హైదరాబాద్ (సెంట్రల్), మేడ్చల్, సైబర్ సిటీ, హబ్సిగూడ, నికింద్రాబాద్, రాజేంద్రనగర్, నరూల్‌నగర్, వికారాబాద్, మహబూబ్‌నగర్, గద్వాల్, నాగర్‌కర్నూల్, నారాయణపేట, వనపర్తి, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, నల్గొండ, యాదాద్రి మరియు సూర్యాపేట ఆపరేషన్ సర్కిల్స్‌లో ఉన్న సూపరింటెండింగ్ ఇంజనీర్, కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయి. ఈ ప్రతిపాదనలు **www.tssouthernpower.com** మరియు **www.tserc.gov.in**లో అందుబాటులో ఉన్నాయి. ఆసక్తిగల వ్యక్తులు పైన పేర్కొన్న దాఖలాలను ఏదైనా కార్యాలయం వద్ద కార్యాలయ పని వేళల్లో ఉచితంగా పరిశీలించవచ్చును. ఈ దాఖలాల ప్రతులను **04-12-2023** నుండి పై కార్యాలయాల నుండి ఫోటోకాపీ ఛార్జీల చెల్లింపు పై పొందవచ్చు.
3. పై దాఖలాల యందు అభ్యంతరాలు/సూచనలు, ఏదైనా ఉంటే, సహాయక మెటీరియల్‌తో పాటు, చీఫ్ జనరల్ మేనేజర్ (ఆర్.ఏ.సి) గారికి, ప్రధాన కార్యాలయం (టిఎస్ఎస్పిడిసిఎల్) కార్పొరేట్ ఆఫీస్, ఫస్ట్ ఫ్లోర్, మింట్ కాంపౌండ్, హైదరాబాద్-500063కు వ్యక్తిగతంగా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **27-12-2023** సాయంత్రం 5 గంటలలోపు పంపగలరు. దాని కాపీని పైన పేర్కొన్న చిరునామాలో సెక్రటరీ, TSERC వారికి కూడా సమర్పించాలి. అభ్యంతరాలు/సూచనలు నివేదించువారు వారి సంతకము(లు) మరియు పూర్తి పేరు, పోస్టల్ చిరునామా, ఇమెయిల్ ఐడి మరియు సంప్రదింపు నంబర్ పొందుపర్చగలరు ఏదైనా సంస్థ లేదా వినియోగదారుల వర్గం తరపున అభ్యంతరాలు/ సూచనలు దాఖలు చేయబడితే, అది స్పష్టంగా పేర్కొనవలెను. అభ్యంతరదారు(లు) వ్యక్తిగతంగా వినాలనుకుంటే ప్రత్యేకంగా పేర్కొనవలెను.
4. అభ్యంతరాలు/సలహాల వివరాలను ఈ క్రింద తెలుపబడిన పట్టికలో పొందుపర్చి జతపర్చవలెను.

| అభ్యంతరదారు పేరు మరియు పూర్తి చిరునామా తో పాటు, ఇ-మెయిల్ ఐడి మరియు సంప్రదింపు నెంబర్ | టిఎస్ఎస్పిడిసిఎల్ యొక్క గ్రిడ్ సపోర్ట్ ఛార్జీల విధింపుపై అభ్యంతరాల (లు)/సూచన(లు) సంక్షిప్త వివరాలు | అభ్యంతరం/సూచన కాపీ మరియు లైసెన్సీ కార్యాలయంలో దిలివటికి సంబంధించిన రుజువు జతచేయబడిందా (అవును/లేదు) | అభ్యంతరదారు వ్యక్తిగతంగా వినవలయునా క